క్లుప్తంగా

నైపుణ్యం గల కార్మికులుగా రాణించాలి

గండేడ్: భవన నిర్మాణ కార్మికులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యం గల కార్మికులుగా రాణించాలని వెన్నాచేడ్ సర్పంచ్ పుల్లారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెన్నాచేడ్‌లో భవన నిర్మాణ కార్మికులకు ఎస్‌ఏసీ ఆధ్వర్యంలో పదిహేను రోజులుగా శిక్షణ ఇచ్చారు. గురువారం రైతువేదికలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఇందిరా, సత్యనారాయణ, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ డిక్లరేషన్ కమిటీలో చోటు

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్‌మెన్ కమిటీలో జిల్లాకు చెందిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్‌కు చోటు దక్కింది. ఈ కమిటీలో ఏడుగురి సభ్యులు ఉండనున్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రత్యేక మైనార్టీ డిక్లరేషన్‌ను వీరు రూపొందించనున్నారు.

సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా రాజేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా బాలానగర్ మండలానికి చెందిన రాజేశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షు ఛిజీ పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ నియామకపత్రం జారీ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజేశ్వర్‌రెడ్డికి పార్లమెంట్ ఇన్‌చార్జి మోహన్‌కుమార్ మంగళం, డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్‌పాష నియామకం పత్రం అందజేశారు.

టిప్పర్ బోల్తా

గండేడ్: రోడ్డుకు కంకర తీసుకెళ్తుండగా అదుపు తప్పి టిప్పర్ బోల్తాపడింది. మండలంలోని రంగారెడ్డిపల్లి సమీపంలో హైవే పనుల కోసం కప్లాపూర్ నుంచి కంకర లోడుతో వస్తున్న టిప్పర్ రంగారెడ్డిపల్లి సమీపానికి రాగానే బోల్తా పడింది. రోడ్డు పక్కన పోసిన మట్టి ఉండడం మూలంగా బరువుకు టిప్పర్ అదుపు తప్పినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.

పౌష్టికాహారం ఇవ్వాలి

అడ్డాకుల: తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలని మండల ఆయుర్వేద వైద్యురాలు లావణ్య సూచించారు. మండలంలోని కాటవరం, తిమ్మాయిపల్లి తండా పాఠశాలలు, తిమ్మాయిపల్లి, కాటవరం అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఆమె ఆయూష్‌శాఖ ద్వారా హెల్త్ క్యాంపులను నిర్వహించారు. పాఠశాల, అంగన్‌వాడీ పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి ఆయుర్వేద మందులను అందజేశారు. అనంతరం ఆయూష్ కరదీపికలను పిల్లలకు పంపిణీ చేశారు.

రేపటి నుంచి ఉపాధి ఆడిట్

నవాబుపేట: ఉపాధి హామీ పథకంపై ఆడిట్ బృందం తనిఖీ చేయనున్నట్లు ఏపీఓ జ్యోతి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కార్యాలయంలో రికార్డుల సేకరణ, పరిశీలిన పూర్తి కావొచ్చిందని, శనివారం నుంచి గ్రామాల్లో బృందం క్షేత్రస్థాయి పర్యటన చేసి అన్ని పనులు పరిశీలించి కొలతలు తీసుకుంటారని వివరించారు. గ్రామంలో పనులు, రికార్డుల పరిశీలిన పూర్తి చేసి అదే గ్రామంలో గ్రామసభ నిర్వహించి పూర్తిగా ఆరాతీస్తారని, అనంతరం తీర్మానం చేస్తారని వివరించారు.

కొత్తపంచాయతీలు ఏర్పాటు చేయాలని వినతి

గండేడ్: మహమ్మదాబాద్ మండలంలోని బాపనికుంటతండా ప్రస్తుతం సంగాయిపల్లి పంచాయతీ పరిధిలో ఉంది. ఈ తండాలో 500కు పైగా జనాభా ఉందని దీనిని కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని స్థానికులు ఎంపీడీఓకు వినతి ఇచ్చారు. దీంతో పాటు చౌదర్‌పల్లి పంచాయతీ పరిదిలో ఉన్న కుచ్చమీదితండాలో 520కి పైగా జనాభా ఉందని దీనిని కూడా వేరుగా పంచాయతీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. గండేడ్ మండలంలోని పరుగులతండా ప్రస్తుతం పగిడ్యాల్ పంచాయతీ పరిధిలో ఉంది. పగిడ్యాల్ నుంచి పరుగుల తండాకు రెండు కిలోమీటర్ల పైగా దూరం ఉంది. 490 మందికి పైగా జనాభా ఉందని దీనిని పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రూపేందర్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు.

డెంగీతో జాగ్రత్త

భూత్పూర్: పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన గౌస్ డెంగీ వ్యాధికి గురైనట్లు మండల వైద్యాధికారి అబ్దుల్ రబ్ తెలిపారు. బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారం రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా తగ్గకపోవడం అతను ఆస్పత్రికి వచ్చినట్లు వైద్యాధికారి తెలిపారు. గురువారం డెంగీ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని, బీసీ కాలనీలో ఆయన ఇంటికి వెళ్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, ఎక్కువ రోజుల పాటు నీటిని నిల్వ ఉంచడం తదితర విషయాలను వివరించినట్లు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టులు ప్రదానం

గండేడ్: మండలంలోని జక్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులు ప్రదానం చేశారు. గురువారం గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాస్‌రెడ్డి పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 52 మంది విద్యార్థులకు సొంత ఖర్చుతో అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ



వెలుగొమ్ములలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న అనిరుధ్‌రెడ్డి

ప్రత్యేక తెలంగాణ ఇచ్చారని టీపీసీసీ కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి అన్నారు. ప్రజాహిత పాదయాత్రలో భాగంగా గురువారం కొత్తూర్, వెలుగొమ్ముల, అయ్యవారిపల్లిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ వలన సీఎం కేసీఆర్ కుటుంబం, బీఆర్‌ఎస్ నాయకులు మాత్రమే లబ్ధిపొందారన్నారు. ఎన్నికలలో డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని

మిడ్జిల్: ప్రత్యేక తెలంగాణ వస్తే ఇక్కడి ప్రజల బతుకులు మారుతాయని భావించి సోనియాగాంధీ

ఇంతవరకు మండలంలో ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. రుణమాఫీ అని గొప్పలు చెబుతున్నారు కాని రైతుల వడ్డీలకే సరిపోతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులకు ఇందిరమ్మ ఇంటి పథకం కింద రూ.5లక్షలు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. పార్టీ ఆశీర్వదించాలని కోరారు. సమయం వచ్చిందని బీఆర్‌ఎస్ మాయ మాటలకు మోసపోకుండా ప్రజల సమస్యలపై పోరాటం చేసే కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టడం తప్పా పనులను ప్రారంభించరన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు అధికారం అడ్డం పెట్టుకుని ఇసుక, మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని వాటిపై త్వరలోనే పోరాటం చేస్తామని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎంపీపీని అధికార బలంతో రాజీనామా చేయించి మహిళలను మోసం చేశారన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో 16రోజుల జైలుశిక్ష

మహబూబ్‌నగర్ క్రైం: మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు వాహనదారులకు న్యాయమూర్తి జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు చేసిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ రాములు, కురుమూర్తి పట్టుబడ్డారు. వారిని గురువారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి నిర్మల రాములుకు 16రోజుల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించించారు. కురుమూర్తికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించారు.

అడ్డాకుల: మద్యం తాగి వాహనాన్ని నడిపిన వ్యక్తికి కోర్టు జైలుశిక్ష, జరిమానా విధించినట్లు ఎస్‌ఐ మాధవరెడ్డి తెలిపారు. జడ్చర్ల మండలానికి చెందిన అరుణ్ ఇటీవల మద్యం మత్తులో వాహనాన్ని నడుపుతూ పట్టుబడినట్లు చెప్పారు. మహబూబ్‌నగర్‌లో న్యాయమూర్తి ఎదుట గురువారం హాజరుపర్చగా రెండు రోజుల జైలుశిక్ష, రూ.2500 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తాగి వాహనం నడిపితే జైలుకే..

రాజాపూర్: మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు కెళ్లడం తప్పదని ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం సాయంత్రం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు.

సీలింగ్ భూములకు పట్టాలివ్వాలని నిరసన



నిరసన తెలుపుతున్న లోకిరేవు రైతులు

నవాబుపేట: ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం ఇచ్చిన సీలింగ్ భూములపై రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని లోకిరేవు గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. పట్టాలు కావాలని అడుగుతున్నా పాలకులు పట్టించుకోలేదని, అధికారులకు పలు మార్లు వినతి పత్రం అందించిన స్పందన లేదని సర్పంచ్ సత్యం వాపోయారు. సీలింగ్ భూములు ఇచ్చిన ప్రభుత్వం వాటికి ప్రొసిడింగ్‌లు సైతం అందించినా పట్టాలు ఇవ్వకపోవటంతో తమ భూములకు రక్షణ లేదని వాపోయారు. భూములకు ఆర్డీఓ ప్రత్యేక ఫైలును సైతం అధికారులకు అందించామని, వాటిని అధికారులు గాలికి వదిలేశారన్నారు. వివిధ సర్వే నంబర్‌లలోని భూములను 46 మంది రైతులకు సీలింగ్ ప్రకారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిప్రతం అందించారు.

జనరంజకమైన పాలన అందించిన ఆరో నిజాం



సంఘీభావం ప్రకటిస్తున్న ముస్లిం సంఘాల ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆరో నిజాం నవాబ్ మీర్ మహబూబ్‌అలీ ఖాన్ తన హయాంలో జనరంజకమైన పాలన అందించి ప్రజా సంక్షేమానికి విశేషంగా పాటుపడ్డారని ముస్లిం సంఘాల ప్రతినిధులు అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో ఆరో నిజాం నవాబ్ మీర్ మహబూబ్ అలీ ఖాన్ జయంతి వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ప్రతినిధులు మాట్లాడుతూ ఆరో నిజాం నవాబ్ తన హయాంలో ఎన్నో అద్భుతమైన కట్టడాలు, నగరాలు నిర్మించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ గంగాజమున తహజీబ్‌కు ప్రతీకగా నిలిచారని అన్నారు. జిల్లా కేంద్రంలో నిజాం నవాబు తన పాలనలో కట్టిన ఎన్నో భవంతులు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని అన్నారు. జిల్లా కేంద్రంలో ఆరో నిజాం పేరిట స్మారకాన్ని లేదా సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పటికైనా ఆరో నిజాం పేరిట స్మారక మందిరాన్ని నిర్మించాలని వారు కోరారు. కార్యక్రమంలో షేక్ ఫారుఖ్ హుస్సేన్, హనీఫ్ అహ్మద్, ఎస్‌ఎం.ఖలీల్, సాధిక్, బాబర్ షేక్, ఎండి.సలీం, నిజాముద్దీన్, తయ్యబ్ బాష్వార్, జఫర్‌షా, ఖాజా, అహ్మద్‌పాష, సాబేర్ హుస్సేన్, మిర్జా ఖుద్దూస్‌బేగ్, సాదుల్లా షరీఫ్, మతీన్, మహ్మద్ ఆమేర్, అజహర్‌ఖాన్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఆరో నిజాం నవాబ్ మీర్ మహబూబ్‌అలీ ఖాన్ జయంతి వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆరో నిజాం నవాబ్ మీర్ మహబూబ్‌అలీ ఖాన్ బహద్దూర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎంఏ రహీమ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ హాదీ, హనీఫ్ అహ్మద్, సమద్‌ఖాన్, ఖలీల్, బాబర్ షేక్, మోసీన్‌ఖాన్, రహెమాన్ రీగల్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయిన ఉద్యోగి

జడ్చర్ల: ఆన్‌లైన్ ద్వారా ఓటీపీ అడిగి క్రెడిట్ కార్డు నుంచి నాలుగు దఫాలుగా రూ.92వేలు కట్ చేశారని పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి సయ్యద్ అఫ్జల్ (డీఎఫ్‌ఓ) గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ రమేష్‌బాబు తెలియజేశారు. బుధవారం తనకు ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని, 8466883851 నంబర్ నుంచి కాల్ వచ్చిందన్నారు. పాన్ కార్డు అప్‌డేట్ చేయాలని లేదంటే ఖాతా రద్దవుతుందని చెప్పారని, ఎనిడెస్క్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోమని చెప్పగా, ఆ తర్వాత రూ.4,899 పంపించమని కోరగా పంపించినట్లు పేర్కొన్నాడు. అదే నంబరుకు మళ్లీ రూ.17,100 పంపించమని చెప్పగా పంపించానన్నారు. సందేహం వచ్చి తర్వాత ఫోన్‌చేయగా పనిచేయటం లేదని గుర్తించి 1930కు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో క్రెడిట్ కార్డు నుంచి రూ.20,259, కొద్దిసేపటి తర్వాత రూ.48,623లు కట్ అయ్యాయి. మొత్తం రూ.92,381 డబ్బులు మోసపోయినట్లు తెలియజేశారని సీఐ తెలిపారు.

అర్హులందరికీ డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి



మూసాపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి డిమాండ్ చేశారు. గురువారం అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాండురంగారెడ్డి, అంజయ్య, రాజుగౌడ్, జామ్ శ్రీనివాసులు, తిరుపతిరెడ్డి, సతీష్‌కుమార్, మహేష్‌గౌడ్, కోటేష్, వెంకటేష్‌యాదవ్, కె.చంద్రశేఖర్, రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటమే

అడ్డాకుల: సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటమి తప్పదని బీజేపీ నాయకుడు ఎగ్గని నర్సింహులు విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం బీజేపీ నిర్వహించిన మహాధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డులు ఎంత మందికిచ్చారని ప్రశ్నించారు.

మూసాపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజేష్‌గౌడ్, రవిరాజాచారి, తిరుపతిరెడ్డి, జలంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నవాబుపేట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో యాదయ్య, శ్రీనివాస్, అంజనేయులు పాల్గొన్నారు.

భూత్పూర్: ఎన్నికలప్పుడే సీఎం కేసీఆర్ కొత్త పథకాలు ఆశ చూపి ఓట్లు వేయించుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వద్ద ధర్నా చేశారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ భాను కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు.

మహమ్మదాబాద్: ప్రభుత్వం నిరుపేదలకు అర్హులైన వారికి ఇళ్లను ఇవ్వడంలో విఫలమైందని బీజేపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

చిన్నచింతకుంట: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు డిమాండ్ చేశారు.

హన్వాడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసాలకు పాల్పడిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆందోళన చేశారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



చిన్నచింతకుంట: మండలానికి ప్రభుత్వం జూనియర్ కళాశాల మంజూరు చేయడంతో గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి హాజరై సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మండల ప్రజలంతా సీఎంకు రుణపడి ఉండాలన్నారు. సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

గండేడ్: మండలంలోని ఆయా గ్రామాల్లో సబ్‌సెంటర్ల నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. వెన్నాచేడ్, రెడ్డిపల్లి, సల్కర్‌పేట్‌లలో సబ్ సెంటర్లు ఉన్నాయి. అవి ప్రస్తుతం పంచాయతీ కార్యాలయాల్లో కొనసాగుతున్నాయి. స్థలాలు చూయిస్తే పక్కా భవన నిర్మాణానికి నిధులు వెచ్చిస్తామని తెలుపుతూ ఆరోగ్యకేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో మెడికల్ ఆఫీసర్ అప్పటి తహసీల్దార్ జ్యోతిని స్థలం చూయించాలని కోరారు. ఆమె మూడు గ్రామాల్లో సర్పంచ్‌లతో మాట్లాడి సబ్‌సెంటర్ నిర్మాణానికి స్థలం చూయించాలని కోరారు. సర్పంచ్‌లు తమ వద్ద స్థల ఉందని సబ్‌సెంటర్ నిర్మాణానికి ఇస్తామని లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారు. వీటిని జిల్లా మెడికల్ అధికారులకు పంపించినట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



దేవరకద్ర: పట్టణంలోని 105, 109వ నంబర్ పోలింగ్ కేంద్రాలను గురువారం అధికారులు పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల గదులను అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో సౌకర్యాలను తనిఖీ చేశారు. జిల్లా అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ల పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవిందర్‌నాథ్, తహసీల్దార్ శ్రీనివాస్, డీటీలు శివరాజు, రహమాన్, ఈఓ సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జలాదివాసం



భూత్పూర్: మండలంలోని అన్నాసాగర్‌లో గురువారం ఆంజనేయస్వామి దేవాలయం పునః ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో దేవతా విగ్రహాల జలాదివాసం నిర్వహించారు. వేదపండితులు గోపాల్‌శర్మ, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్య ప్రశనం, యాగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు పూజ, సర్వతో భద్ర మండలి పూజ, అంకురార్పణ, యోగిని దేవత పూజ, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు.

పంటల పరిశీలన

రాజాపూర్: మండలంలోని కొర్రతండా, రాఘవాపూర్‌లో సాగు చేసిన పత్తి, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేష్ గురువారం పరిశీలించారు. మండలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఏఈఓలు ఈనెల మొదటి వారం నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేశారో లేదో పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు సకాలంలో కురవకపోవడంతో మొక్కజొన్న పంటలు వేసినట్లు తెలిపారు.

వృద్ధుడు అదృశ్యం

జడ్చర్ల టౌన్: మండలంలోని గొల్లపల్లికి చెందిన రంగయ్య మూడు రోజులుగా కనిపించటం లేదని కుమారుడు ఎడ్ల కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలియజేశారు. తన తండ్రికి కల్లు తాగే అలవాటు ఉందని, గతంలో అలాగే ఇంటినుంచి వెళ్లి తిరిగి వచ్చేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 14న ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదని, వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు.

మటన్ మార్కెట్ ఏర్పాటు చేయండి



మంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలో మటన్ మార్కెట్ ఏర్పాటు చేయాలని మాంసం విక్రయదారులు గురువారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సంఘం జిల్లా కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ.. పట్టణంలో విజయ బ్యాంకు లైన్ షాషాబ్‌గుట్ట రోడ్డు మార్గంలో మాంసం దుకాణాలను ఏర్పాటు చేసుకుని 25ఏళ్లుగా జీవనం సాగిస్తున్నామని తెలిపారు. దుకాణాలకు ఆనుకుని ఉన్న ప్రహరి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మటన్ మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో విజయబాబు, యాదిలాల్, నరేందర్, సురేష్, నర్సోజీ, మక్బుల్, రాకేష్, రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

స్థలం కేటాయించండి

జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ భవనం కోసం స్థలం కేటాయించాలని అధ్యక్షుడు చందుయాదవ్ హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణ బైపాస్ రోడ్డులో 25 సర్వే నంబర్‌లో 500గజాల స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్‌చారి, సురేందర్‌గౌడ్, రామస్వామి, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

హన్వాడ: మండలంలోని చిన్నదర్పల్లి మున్సిపల్ వార్డులో గురువారం స్థానిక బీజేపీ నాయకులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పల్లెరవి, గంజివెంకన్న, శివరాజ్, కౌన్సిలర్ లతాశ్రీ పాల్గొన్నారు.

చెక్ డ్యాంలతో రైతులకు మేలు



చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ: మండలంలో మోదీపూర్‌లో, చిన్నలింగల్‌చేడ్‌లో నిర్మించిన చెక్‌డ్యాంలను నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చెక్‌డ్యాంల నిర్మాణాలతో సాగు భూమి పెరిగి, రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ భరత్‌గౌడ్, ఎంపీడీఓ జయరాములు, వైస్ ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, భీంరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టొద్దు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య

మహబూబ్‌నగర్ రూరల్: మాదిగల ఆత్మగౌరవాన్ని మందకృష్ణమాదిగ మనువాదులతో తాకట్టు పెట్టొద్దని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య అన్నారు. గురువారం మాల మహానాడు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మందకృష్ణపై చేసిన వ్యాఖ్యలను ఖండించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాలలపై విషం కక్కడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే మందకృష్ణ అగ్రవర్ణాలకు చెందిన రెడ్లు, వెలమలు, కమ్మలు, మిగతా అగ్రవర్ణ నాయకులకు అన్ని రాజకీయ పార్టీలలో అధ్యక్షులుగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, జెడ్పీటీసీలుగా, వార్డు మెంబర్ నుంచి ప్రధానమంత్రి పదవి వరకు వాళ్ల జనాభా ఎంత వారు అనుభవిస్తున్న రిజర్వేషన్ ఎంత అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎస్సీలకు అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల్లో 85 శాతం మాదిగలే అనుభవిస్తున్న సంగతి ఎందుకు చెప్పరని అన్నారు.

శాంతివనం సందర్శించిన జడ్జి

పాలమూరు: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి గురువారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో ఉన్న శాంతివనం సందర్శించారు. స్థానికంగా ఉన్న పరిస్థితులతో పాటు భోజనం, తాగునీటి సదుపాయాలు, ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయో పరిశీలించారు. అక్కడ ఉన్న మూగ, చెవిటి, అనాథ పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు క్రమంగా ఆరోగ్య పరీక్షలు చేయించాలని సిబ్బందికి సూచించారు.

భవిత కేంద్రం ప్రారంభం

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని ధర్మాపూర్‌లో విలీన విద్యా వనరుల కేంద్రాన్ని (భవిత కేంద్రం) గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి ఇద్దరు ఐఈఆర్‌పీ ఉపాధ్యాయులతో భవిత కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వారి సేవలను ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బాలుయాదవ్, తిరుపతయ్య, హెచ్‌ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ నాయకుడు కిల్లెగోపాల్ డిమాండ్ చేశారు. మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తెలంగాణచౌరస్తాలో కాంట్రాక్టు ఏఎన్‌ఎంలు మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. 20ఏళ్లుగా పనిచేస్తున్న ఏఎన్‌ఎంలను పరీక్షలు రాసి అర్హత సాధించాలని నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. కరోనా కాలంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సేవలు అందించారని, ఏఎన్‌ఎంల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వ నిబంధనలు బేషరతుగా ఉపసంహరించుకోవాలని కోరారు. కొత్త నోటిఫికేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కురుమూర్తి, విజయవర్ధన్, నేహ, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

అఖండ దీపారాధన ప్రారంభం



దేవరకద్ర: మండల కేంద్రంలో శివాలయం, వీరప్పయ్యస్వామి దేవాలయాలలో గురువారం శ్రావణ మాసం ప్రారంభం సందర్భంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన తర్వాత భక్తుల సమక్షంలో అఖండ దీపాలను వెలిగించారు. శ్రావణ మాసం, వినాయక చవితి ఉత్సవాలు పూర్తయ్యే వరకు 41 రోజుల పాటు ఈ దీపాలను నిరంతరం వెలిగేలా చూస్తారు. ప్రతిరోజు రాత్రి దేవాలయాలలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ శివానంద్, బిక్షపతి, పద్మ, నాగేష్, బాలరాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. దేవాలయాల పునర్నిర్మాణ పనులకు పట్టణానికి చెందిన బోయరాములు, మమత దంపతులు గురువారం రూ. 1.16లక్షలను దేవస్థాన కమిటీకి అందజేశారు.